(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 5 సంచిక : 112 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 20-10 - 2026 పేజీలు : 6



రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సీఎం రేవంత్ దసరా శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సీఎం విజయదశమి శుభాకాంక్షలు

చెడుపై మంచి సాధించిన విజయానికి దసరా ప్రతీక అని వెల్లడి

ప్రతి ఒక్కరికీ అష్టైశ్వర్యాలు, విజయాలు చేకూరాలని ఆకాంక్ష

జమ్మి ఆకులను బంగారంగా భావించడం మన సంప్రదాయమన్న సీఎం

రాష్ట్ర ప్రజలకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన ఈ పండుగతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.



నెట్ జీరో క్యాంప్‌సగా ఎన్ఐయూఎం ప్రాంగణం

హైదరాబాద్, అక్టోబరు 19: పట్టణపాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ సమస్యల పరిష్కారంలో పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ భారత ఫ్యూచర్ సిటీలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్(ఎన్ఐయూఎం) నూతన ప్రాంగణాన్ని నిర్మించనున్నారు. సుమారు రూ.200 కోట్లు ఇందుకు వెచ్చిస్తారు.

50 డిగ్రీలకు చేరనున్న ఎండలు? గోదావరి నీటి నిల్వపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన

సూపర్ ఎల్‌నినోతో ఎండలు

50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని

తుమ్మల వ్యాఖ్య

వర్షాలు తగ్గితే భూగర్భజలాలు

అడుగంటిపోయే ప్రమాదం

గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం చర్యలు

దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక

బస్తాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశం

భద్రాద్రి జిల్లా అమ్మగారిపల్లి వద్ద

ఆనకట్టను మంత్రి పరిశీలన



తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు.



భారత్‌ను అరాచకత్వం నుంచి కాపాడండి

న్యూఢిల్లీ, అక్టోబరు 19 : భారత ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు జరుపుతోన్న నిరసనలను 27 దేశాల్లోని పలు విశ్వవిద్యాలయాలకు చెందిన 400 మంది విద్యార్థులు, పరిశోధకులు, మాజీ విద్యార్థులు ఖండించారు. ఈ నిరసనలు భారతరాజ్యాంగ సంస్థలు, ప్రజాస్వామ్య ప్రక్రియలకు విశ్వసనీయత లేకుండా చేసే ప్రయత్నమేనని పేర్కొన్నారు.





కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు..
కాంగ్రెస్ నేతలకు లీగల్ నోటీసులు

మహేశ్ గౌడ్, పొంగులేటి, వంశీకృష్ణకు బీఆర్ఎస్ నోటీసులు

నోటీసులు జారీ చేసిన సోమ భరత్ కుమార్

సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్

తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని సూచన

స్పందించకపోతే పరువు నష్టం సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది.



కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత.. ప్రభుత్వానికి హెచ్చరిక

నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలని కవిత డిమాండ్

లేదంటే పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరిక

మేడిగడ్డను చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచన

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను సందర్శించారు.



ఎమ్మెల్సీ ఎన్నికలు: బీజేపీ అభ్యర్థిగా పీఆర్‌టీయూ నేత భిక్షం గౌడ్ పేరు దాదాపు ఖరారు

ఖమ్మం-వరంగల్-నల్గొండ ఎమ్మెల్సీ స్థానానికి బీజేపీ అభ్యర్థి దాదాపు ఖరారు

పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగళి భిక్షం గౌడ్ వైపే పార్టీ మొగ్గు

ఉపాధ్యాయులు, పట్టభద్రుల్లో పీఆర్‌టీయూ నెట్‌వర్క్‌పై బీజేపీ ఆశలుతెలంగాణలో జరగనున్న ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి బీజేపీ తన అభ్యర్థిని దాదాపుగా ఖరారు చేసినట్లు తెలుస్తోంది.

రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సీఎం రేవంత్ దసరా శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సీఎం విజయదశమి శుభాకాంక్షలు
చెడుపై మంచి సాధించిన విజయానికి దసరా ప్రతీక అని వెల్లడి
ప్రతి ఒక్కరికీ అష్టైశ్వర్యాలు, విజయాలు చేకూరాలని ఆకాంక్ష
జమ్మి ఆకులను బంగారంగా భావించడం మన సంప్రదాయమన్న సీఎం

రాష్ట్ర ప్రజలకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన ఈ పండుగతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు.

ఈ పర్వదినం ప్రతి ఒక్కరిలో ధైర్యం, ధర్మ నిష్ఠ, సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆకాంక్షించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరాకు విశిష్ట స్థానం ఉందని అన్నారు. పండుగనాడు జమ్మిచెట్టుకు పూజలు చేసి, జమ్మి ఆకులను బంగారంగా భావించి పెద్దల ఆశీర్వాదాలు తీసుకోవడం మన ప్రత్యేక సంప్రదాయమని గుర్తు చేశారు.

వీరితో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కూడా వేర్వేరు ప్రకటనల్లో రాష్ట్ర ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

భారత్‌ను అరాచకత్వం నుంచి కాపాడండి

న్యూఢిల్లీ, అక్టోబరు 19 : భారత ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు జరుపుతోన్న నిరసనలను 27 దేశాల్లోని పలు విశ్వవిద్యాలయాలకు చెందిన 400 మంది విద్యార్థులు, పరిశోధకులు, మాజీ విద్యార్థులు ఖండించారు. ఈ నిరసనలు భారతరాజ్యాంగ సంస్థలు, ప్రజాస్వామ్య ప్రక్రియలకు విశ్వసనీయత లేకుండా చేసే ప్రయత్నమేనని పేర్కొన్నారు. 'భారత్‌ను అరాచకత్వం నుంచి కాపాడండి' అని పేరు పెట్టిన ఒక సంయుక్త ప్రకటనపై సంతకం చేసిన వీరంతా.. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేసేందుకే కొందరు వీధుల్లోకి వచ్చి అరాచకంగా నిరసన ప్రదర్శనలు జరుపుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామనే నెపంతో కూలగొట్టే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందుకు కోర్టుల పరిధిలో ఉన్న అంశాలను ఆయుధాలుగా చేసుకొని దేశ ప్రజాస్వామ్యంపై విష బీజాలు నాటుతున్నారని ఆరోపించారు. ఆపై ప్రజాస్వామిక పాలనపై ఎప్పుడూ నమ్మకం లేని అరాచక శక్తులు వీధుల్లోకి వచ్చి అల్లరి చేస్తున్నాయని విమర్శించారు. అదీ ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నామనే నెపంతో చేయడం విచిత్రమని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. భారతీయులుగా ఈ పరిస్థితులపై తాము తీవ్రంగా ఆందోళన చెందుతున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం గత ఏడు దశాబ్దాల్లో భారత ప్రజాస్వామ్యం తన బలాన్ని అనేక సార్లు నిరూపించుకుందని, ఆయా రాజ్యాంగ సంస్థలు తమ బాధ్యతలను ఎంతో మెరుగ్గా నెరవేర్చుతూనే ఉన్నాయని వివరించారు. దేశంలో ఎప్పుడూ శాంతియుతంగా అధికార మార్పిడి జరగడమే దీనికి స్పష్టమైన నిదర్శనమని(హాల్‌మార్క్) ఆ ప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు: బీజేపీ అభ్యర్థిగా పీఆర్‌టీయూ నేత భిక్షం గౌడ్ పేరు దాదాపు ఖరారు

ఖమ్మం-వరంగల్-నల్గొండ ఎమ్మెల్సీ స్థానానికి బీజేపీ అభ్యర్థి దాదాపు ఖరారు
పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగళి భిక్షం గౌడ్ వైపే పార్టీ మొగ్గు

ఉపాధ్యాయులు, పట్టభద్రుల్లో పీఆర్‌టీయూ నెట్‌వర్క్‌పై బీజేపీ ఆశలుతెలంగాణలో జరగనున్న ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి బీజేపీ తన అభ్యర్థిని దాదాపుగా ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగళి భిక్షం గౌడ్‌ను బరిలోకి దించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాల ప్రకారం, ఇటీవల పీఆర్‌టీయూ సీనియర్ నేతలు ఢిల్లీతో పాటు రాష్ట్రస్థాయిలోని బీజేపీ ముఖ్య నేతలతో చర్చలు జరిపారు. ఈ నెలాఖరులో ప్రభుత్వ సర్వీస్ నుంచి పదవీ విరమణ చేయనున్న భిక్షం గౌడ్, ఆ తర్వాత పూర్తిస్థాయి రాజకీయాల్లోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్నారు.

ఉపాధ్యాయులు, పట్టభద్రుల్లో పీఆర్‌టీయూకు ఉన్న బలమైన నెట్‌వర్క్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఈ స్థానంలో గెలుపు అవకాశాలను మెరుగుపరుచుకోవాలని బీజేపీ భావిస్తోంది. భిక్షం గౌడ్‌తో పాటు మరికొందరి పేర్లను కూడా పార్టీ పరిశీలించినప్పటికీ, ఆయన వైపే అధిష్ఠానం మొగ్గుచూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మిగిలిన ఎమ్మెల్సీ స్థానాలకు కూడా అభ్యర్థులపై కసరత్తు చేస్తున్న బీజేపీ, త్వరలోనే అధికారికంగా పేర్లను ప్రకటించనుంది.

పండగల వేళ హైదరాబాద్ పోలీసు శాఖలో మార్పులు.. భారీగా ఎస్ఐల బదిలీ

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 75 మంది ఎస్ఐల బదిలీ
పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని పాలనాపరమైన మార్పులు
లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులకు స్థానచలనం

బదిలీ అయిన వారు వెంటనే విధుల్లో చేరాలని సీపీ సజ్జనార్ ఆదేశంఒకేచోట ఎక్కువకాలం పనిచేస్తున్న వారిని బదిలీ చేసినట్లు వెల్లడి

హైదరాబాద్ నగరంలో పండగల సీజన్ సమీపిస్తున్న వేళ పోలీసు శాఖలో భారీగా మార్పులు చోటుచేసుకున్నాయి. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 75 మంది సబ్-ఇన్‌స్పెక్టర్లను (ఎస్ఐ) బదిలీ చేస్తూ నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం, శాంతిభద్రతల పటిష్ఠతలో భాగంగా ఈ బదిలీలు చేపట్టినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లు, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, క్రైమ్, కంట్రోల్ రూమ్ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులను ఈ బదిలీల ప్రక్రియలో భాగంగా మార్పు చేశారు. ముఖ్యంగా ఎక్కువ కాలంగా ఒకేచోట పనిచేస్తున్న అధికారులను గుర్తించి వేర్వేరు స్టేషన్లు, విభాగాలకు కేటాయించినట్లు తెలుస్తోంది.బదిలీ అయిన అధికారులు తక్షణమే తమ కొత్త పోస్టింగ్‌లలో బాధ్యతలు స్వీకరించాలని కమిషనర్ స్పష్టంగా ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం లేదా నిర్లక్ష్యం ప్రదర్శించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రాబోయే పండగలు, నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భద్రతా అవసరాలను దృష్టిలో ఉంచుకునే ఈ మార్పులు చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

నెట్ జీరో క్యాంప్‌సగాఎన్ఐయూఎం ప్రాంగణం

హైదరాబాద్, అక్టోబరు 19: పట్టణపాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ సమస్యల పరిష్కారంలో పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ భారత ఫ్యూచర్ సిటీలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్(ఎన్ఐయూఎం) నూతన ప్రాంగణాన్ని నిర్మించనున్నారు. సుమారు రూ.200 కోట్లు ఇందుకు వెచ్చిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం 20 ఎకరాల భూమిని కేటాయించింది. 2028 జూన్ 2 నాటికి భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. 2009లో జవహర్‌లాల్ నెహ్రూ జాతీయ పట్టణ పునరుద్ధరణ మిషన్ కింద ఈ సంస్థ భవనానికి కేంద్ర ప్రభుత్వం రూ.50 కోట్లు కేటాయించింది. ప్రస్తుత ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో 20 ఎకరాలు కేటాయించడంతో నూతన ప్రాంగణ నిర్మాణానికి మార్గం సుగమం అయిందని పురపాలక శాఖ కార్యదర్శి టీకే శ్రీదేవి సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.సహజ వనరులకు ప్రాధాన్యత ఇస్తూ నెట్ జీరో క్యాంపస్ ఏర్పాటు చేస్తున్నారు. సంజయ్ పూరి ఆర్కిటెక్ట్స్ ఈ ప్రాంగణానికి రూపకల్పన చేసింది. సహజ భూ స్వరూపానికి అనుగుణంగా భవనాలు నిర్మించనున్నారు. మూడింట రెండొంతుల భూమిని పచ్చదనం కోసం కేటాయిస్తారు. సౌర విద్యుత్తు, వర్షపు నీటి సంరక్షణ, నీటి నిల్వ జలాశయం, శుద్ధి చేసిన మురుగునీటి పునర్ వినియోగం ఏర్పాట్లు ఉంటాయి. పునర్ వినియోగ నిర్మాణ వ్యర్థాలు 80 శాతం వినియోగిస్తారు. మట్టి గుమ్మటాలు, జాలీ తెరలు, విశాలమైన పైకప్పు, సహజ గాలి ప్రసరణ ఉండే కిటికీల నిర్మాణాలు ద్వారా భవనం చల్లగా ఉంచేలా రూపకల్పన చేశారు.

ఆరు పరిశోధనా కేంద్రాలు

కొత్త ప్రాంగణంలో పట్టణ పాలన, ఆర్థిక వనరుల సమీకరణ, మౌలిక సదుపాయాలు, సామాజిక- ఆర్థిక అభివృద్ధి, కార్పొరేట్ సామాజిక బాధ్యత, పట్టణ రవాణాపై పరిశోధనలు చేపడతారు. ఇంక్యుబేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. మున్సిపల్ కమిషనర్లు, పురపాలక శాఖ అధికారులు, ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక సామర్థ్య కేంద్రాలు అందుబాటులోకి తెస్తారు. పట్టణ సమస్యలకు పరిష్కారాలు అమలు చేసే ముందు ఇక్కడ ప్రయోగాత్మకంగా వాటి అమలు పరిశీలిస్తారు. పరిశోధకులు, సందర్శకుల కోసం 122 వసతి గృహాలు ఏర్పాటు చేస్తున్నారు.

కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత.. ప్రభుత్వానికి హెచ్చరిక

నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలని కవిత డిమాండ్
లేదంటే పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరిక
మేడిగడ్డను చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచన

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నవంబర్ నెలాఖరు నాటికి ప్రాణహిత నీటిని మళ్లించేందుకు వెంటనే కాఫర్‌డ్యామ్‌ను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో కన్నెపల్లి పంప్‌హౌస్ వద్దే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కరవు పరిస్థితుల్లోనూ అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆమె విమర్శించారు. మేడిగడ్డను ఒక భూతంగా చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచించారు. తమ పార్టీ కేవలం విమర్శించడానికే పరిమితం కాలేదని, ప్రభుత్వానికి పరిష్కార మార్గాలు కూడా సూచిస్తోందని తెలిపారు. టీవీల్లో కనిపించడం కోసం కాకుండా, ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలనే ఉద్దేశంతోనే తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం తమ సూచనలను సీరియస్‌గా తీసుకుని రైతుల ప్రయోజనాల కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

50 డిగ్రీలకు చేరనున్న ఎండలు గోదావరి నీటి నిల్వపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన

తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తెలిపారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమ్మగారిపల్లి వద్ద గోదావరి ఆనకట్టను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని చెప్పారు. దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వెల్లడించారు.వర్షాలు తగ్గి భూగర్భజలాలు పడిపోయే పరిస్థితి ఏర్పడితే వ్యవసాయంతో పాటు తాగునీటి సరఫరాపైనా ప్రభావం పడే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. నీటి కొరతను దృష్టిలో పెట్టుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. నీటి లభ్యత తగ్గితే విద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం పడుతుందని తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని తుమ్మల సూచించారు. నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే వేసవిలో తాగునీటి కష్టాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి వివరించినట్లు చెప్పారు. గోదావరి నీటిని నిల్వ చేసే ప్రయత్నాల్లో భాగంగా దుమ్ముగూడెం ఆనకట్టపై ఇసుక బస్తాలు ఏర్పాటు చేసే పనులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు.. కాంగ్రెస్ నేతలకు లీగల్ నోటీసులు

మహేశ్ గౌడ్, పొంగులేటి, వంశీకృష్ణకు బీఆర్ఎస్ నోటీసులు
నోటీసులు జారీ చేసిన సోమ భరత్ కుమార్
సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్
తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని సూచన

స్పందించకపోతే పరువు నష్టం సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఈ నోటీసులు పంపించింది. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌చార్జ్ సోమ భరత్ కుమార్ వీటిని జారీ చేశారు.కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ పేర్కొంది. ఈ అంశంపై ఇప్పటికే 'వెలుగు' దినపత్రిక యాజమాన్యం, ఎడిటర్‌కు నోటీసులు పంపించినట్లు తెలిపింది. అదే ప్రచారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణతో తాజాగా ముగ్గురు కాంగ్రెస్ నేతలకు కూడా నోటీసులు జారీ చేసింది.

తమ సోషల్ మీడియా ఖాతాల్లో ఈ అంశానికి సంబంధించి చేసిన పోస్టులను వెంటనే బేషరతుగా తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని నోటీసుల్లో పేర్కొంది. తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేసింది.

నోటీసులకు స్పందించకపోతే పరువు నష్టం సహా వర్తించే చట్టాల ప్రకారం తదుపరి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ లీగల్ సెల్ హెచ్చరించింది.

కన్నెపల్లి పంప్‌హౌస్‌ను సందర్శించిన కవిత.. ప్రభుత్వానికి హెచ్చరిక

నవంబర్ చివరికల్లా కాఫర్‌డ్యామ్ నిర్మించాలని కవిత డిమాండ్
లేదంటే పంప్‌హౌస్ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరిక
మేడిగడ్డను చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచన

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... నవంబర్ నెలాఖరు నాటికి ప్రాణహిత నీటిని మళ్లించేందుకు వెంటనే కాఫర్‌డ్యామ్‌ను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో కన్నెపల్లి పంప్‌హౌస్ వద్దే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

కరవు పరిస్థితుల్లోనూ అందుబాటులో ఉన్న నీటిని రైతులకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆమె విమర్శించారు. మేడిగడ్డను ఒక భూతంగా చూపి రైతులను నష్టపరచవద్దని ప్రభుత్వానికి సూచించారు. తమ పార్టీ కేవలం విమర్శించడానికే పరిమితం కాలేదని, ప్రభుత్వానికి పరిష్కార మార్గాలు కూడా సూచిస్తోందని తెలిపారు. టీవీల్లో కనిపించడం కోసం కాకుండా, ప్రజల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాలనే ఉద్దేశంతోనే తాము పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.



ప్రభుత్వం తమ సూచనలను సీరియస్‌గా తీసుకుని రైతుల ప్రయోజనాల కోసం పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

దసరా పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి.



-సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,అక్టోబర్ 19.

దసరా పండుగను పురస్కరించుకుని బయ్యారం మండలం జగ్గుతండ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ మండల ప్రజలకు,జగ్గుతండ గ్రామ ప్రజలకు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి,అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి దసరా పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.దుర్గాదేవి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు.గ్రామ ప్రజల మధ్య ఐక్యత,సోదరభావం మరింత బలపడాలని,ప్రతి ఒక్కరూ పరస్పర సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు.

-ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,అక్టోబర్ 19.



దసరా పండుగను పురస్కరించుకుని బయ్యారం మండల ప్రజలందరికీ జగ్గుతండా ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు.ఈ పర్వదినం సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నాట్లు తెలిపారు.ప్రజల మధ్య ప్రేమాభిమానాలు,ఐకమత్యం పెంపొందించి,అందరూ కలిసిమెలిసి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.దసరా పండుగ ప్రజలకు సంతోషాన్ని, నూతన ఉత్సాహాన్ని అందించాలని, గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.బయ్యారం మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సుఖశాంతులతో, సిరిసంపదలతో జీవించాలని, దుర్గాదేవి కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలని జగ్గుతండా ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి కోరుకుంటూ మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి విజయానికి కృషి చేయాలి.



-ఎంపీ బాలరాంనాయక్.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,అక్టోబర్ 19:

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బాలరాంనాయక్ పర్యటించారు.ఈ సందర్భంగా కొత్తపేట సర్పంచ్ ప్రవీణ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సీతారాం రెడ్డితో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

?ఖమ్మం,నల్గొండ,వరంగల్ పట్టభద్రుల (గ్రాడ్యుయేట్స్) ఎమ్మెల్సి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీ బాలరాంనాయక్ పిలుపునిచ్చారు.గ్రాడ్యుయేట్ ఓటర్లను నేరుగా కలిసి,కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సూచించారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి సర్వోత్తంరెడ్డి విజయానికి శ్రమించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పసుపులేటి సతీష్,దనసరి వీరభద్రం,సొసైటీ డైరెక్టర్ కళింగ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాలు పంపిణీ చేసిన డాక్టర్ కూరపాటి మురళి కుటుంబం!

చింతకాని, అక్టోబర్ 19 ప్రజా వేదిక ప్రతినిధి:

గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే పంచాయతీ సిబ్బంది సేవలను గుర్తించి దసరా పండుగ వేళ వారి ముఖాల్లో ఆనందం నింపారు ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి మురళి కుటుంబ సభ్యులు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో విజయదశమి సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి వారు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పురుష సిబ్బందికి ప్యాంట్, షర్ట్ పీస్‌లు, మహిళా సిబ్బందికి చీరలను పంపిణీ చేశారు. గత కొన్నేళ్లుగా దసరా పండుగ సందర్భంగా పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు అందజేసే సంప్రదాయాన్ని కూరపాటి మురళి కుటుంబం ఆనవాయితీగా కొనసాగిస్తుండడం విశేషం. గ్రామానికి సేవ చేస్తున్న సిబ్బంది కష్టాన్ని గుర్తించి, వారికి పండుగ కానుకగా దుస్తులు పంపిణీ చేస్తూ తమ దాతృత్వాన్ని



చాటుకుంటున్న వైద్యుడి కుటుంబాన్ని గ్రామస్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ సేవా కార్యక్రమం పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని కొనియాడారు.

చింతకానిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

చింతకాని, అక్టోబర్ 19 (ప్రజా వేదిక ప్రతినిధి):

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు చింతకాని గ్రామంలో ఘనంగా జరిగాయి. పండుగ సందర్భంగా రామాలయం సెంటర్ సమీపంలోని కనకదుర్గ అమ్మవారి వద్ద మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ఈ వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ వారిని ఉత్సాహపరిచారు. మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బిలీఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మేడంపూడి రమాజ్యోతి వేడుకల్లో పాల్గొని గ్రామంలోని పలువురు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిలారు జగన్ మోహనరావు, ఉప సర్పంచ్ దంపతులు కోలా ఉమారాణి, కోలా నాగేశ్వరరావు, విగ్రహ దాత బండి రమణ, స్థలదాత వెన్నబోయిన రాజు, వార్డు సభ్యులు కిలారు బాబురావు, షేక్ రహీముల్లా, పొనుగోటి బాబు, గంధసిరి లలిత, వేముల ఆకాష్, బండి ప్రసాద్, మల్లెల సత్యనారాయణ, షేక్ జానీమియా, బండి వెంకటేశ్వర్లు, కొలుకుల వెంకటేశ్వర్లు, కానగాని బుచ్చయ్య, పొనుగోటి ప్రసాద్, పొనుగోటి



చిన్న రత్నాకర్, జక్కి వీరబాబు, గంధసిరి శ్రీను, గడ్డం వెంకటేశ్వర్లు, కూచిపూడి సతీష్, బచ్చు బాబు, చింతల సైదులు, కొడవకంటి మోహన్ రావు, మేకనబోయిన రాంబాబు, ఉమారాజు, పోతురాజు గోపాల్ రావుతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తిరుమలాపురంలో అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు.. ఆకట్టుకున్న భారీ బతుకమ్మ.

చింతకాని, అక్టోబర్ 19 ప్రజా వేదిక ప్రతినిధి:

ఖమ్మం జిల్లా చింతకాని మండలం తిరుమలాపురం గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి వరకు సంబరాలు కొనసాగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకల్లో ఆరు అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన భారీ సద్దుల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

మురిపించిన కోలాటాలు.. బాణసంచా వెలుగులు.

గ్రామంలోని మహిళలు, ఆడపడుచులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. సంప్రదాయ బతుకమ్మ పాటలు, కోలాటాలు, నృత్యాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. యువతీ యువకులు బాణసంచా కాల్చడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం భారీ బతుకమ్మను ముత్యాలమ్మ తల్లి బొడ్డురాయి, అంజనేయస్వామి ఆలయం వద్దకు తీసుకెళ్లి కొబ్బరికాయలు కొట్టి, తీర్థప్రసాదాలు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ వీధుల్లో బతుకమ్మ



ఊరేగింపు కనులపండువగా సాగింది.

మహిళలతో కలిసి సంబరాల్లో పాల్గొన్న సర్పంచ్.

ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు--దీపిక, ఉపసర్పంచ్ గోగుల నాగమణి--నరసింహారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకలకు హాజరైన మహిళలు, భక్తులకు నిర్వాహకులు అరటిపండ్లు, స్వీట్లు, పులిహోర, అల్పాహారం, థమ్స్‌అప్ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేశారు.

భారీగా హాజరైన గ్రామస్థులు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి రమాదేవి--రామారావు, ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమకారుడు గోదా రవీందర్--సుజాత, బండి సైదులు--ఉమా, గోదా ప్రసాద్, గోదా వినోద్ కుమార్, మడిపల్లి నాగేంద్ర కుమార్, బండి గోపీనాథ్--వర్షకుమారి, బండి యాకోబ్, మడిపల్లి సైదులు--పుష్ప, మడిపల్లి రామకృష్ణ--రేణుక, స్వర్ణకంటి నాగేశ్వరరావు--అరుణ, చింతల రామకృష్ణ--సువాసిని, మరీదు మధు, మరీదు రాము, లక్ష్మణ్, గోగుల సతీష్, మడిపల్లి మంగారావు, చాపలమడుగు వెంకటేశ్వర్లు--భారతమ్మ, చాపలమడుగు నరేష్--నాగరాణి, ఐతం కిషోర్, నరాల వెంకటేశ్వర్లు, గోగుల పెంటయ్య--కుమారి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ యువతీ యువకులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సద్దుల బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు.


ప్రమాద బీమా చెక్కుల పంపిణీ

చింతకాని, అక్టోబర్ 19 (ప్రజా వేదిక ప్రతినిధి):

నాగులవంచ పీఏసీఎస్ సహకార సంఘ సభ్యులైన కంభం నాగేశ్వరరావు, తోటకూరి జగన్ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో వారి కుటుంబాలకు సహకార సంఘం ద్వారా మంజూరైన ప్రమాద బీమా చెక్కులను సోమవారం పంపిణీ చేశారు.కంభం నాగేశ్వరరావు భార్య సరోజినికి రూ.లక్ష, తోటకూరి జగన్ తండ్రి సత్యనారాయణకు రూ.లక్ష చొప్పున మొత్తం రూ.2 లక్షల బీమా చెక్కులను సంఘ అధ్యక్షుడు నల్లమోతు శేషగిరిరావు అందజేశారు.

ఈ కార్యక్రమంలో డీసీసీబీ చింతకాని బ్రాంచ్ మేనేజర్ రేటా, సంఘ ఉపాధ్యక్షుడు పాలకుర్తి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు ఆళ్ల శ్రీనివాసరావు, వంకాయలపాటి లచ్చయ్య, సామినేని అప్పారావు, మద్దినేని పరిమిత నాగేశ్వరరావు, బుర్ర లక్ష్మీనారాయణ, యల్లంపల్లి నాగేశ్వరరావు, వల్లంకొండ ముత్తయ్య, సంఘ కార్యదర్శి యాలముడి శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.




మీకు, మీ కుటుంబ సభ్యులకు
దసరా
శుభాకాంక్షలు


దుర్గామాత ఆశీస్సులు
మీపై ఎల్లవేళలా ఉండాలని
కోరుకుంటూ...
విజయదశమి
శుభాకాంక్షలు
నిద్ర సంపత్ నాయుడు
జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు


చెడు మీద మంచి
సాధించిన విజయానికి ప్రతీక
విజయదశమి!
ధర్మం గెలవాలి...
అధర్మం ఓడాలి!
ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరియాలి...
ప్రతి జీవితంలో విజయాలు వెలుగులు నింపాలి!
తెలంగాణ ప్రజలందరికి
విజయదశమి
శుభాకాంక్షలు!
ఇట్లు,
మీ విజయ్ యాదవ్


మీకు మీ కుటుంబ సభ్యులకు
దసరా
శుభాకాంక్షలు



బ్లడ్ బాత్‌కు సిద్ధంగా ఉండండి

మెగామేనల్లుడు సాయి ధరమ్ తేజ్ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'సంబరాల ఏటిగట్టు'. రోహిత్ కేపీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ చేసుకున్న తాజాగా అఫీషియల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. 'మెగా సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న సంబరాల ఏటిగట్టు సినిమా షూటింగ్ అధికారికంగా పూర్తయింది. వాడని వెపన్ లేదు, రక్తం వాడని రోజు లేదు.. ఈసంక్రాంతికి ఫ్యామిలీ సినిమాలతో పాటు బ్లడ్ బాత్‌కు సిద్ధంగా ఉండండి.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి' అంటూ ఓ స్పెషల్ వీడియో పంచుకున్నారు. 160 రోజులకు పైగా, 10కి పైగా భారీ షెడ్యూళ్లలో ఎంతో శ్రమించి సాగిన షూటింగ్‌కు ఎట్టకేలకు ముగింపు పలకడంతో.. ఈ వీడియో చివరిలో సాయి ధరమ్ తేజ్ మూవీ టీమ్ అందరిపై రక్తం పోసి రివేంజ్ తీర్చుకున్నాడు. ప్రజెంట్ ఈ స్పెషల్ వీడియో వైరల్ అవుతుంది. కాగా.. ఇప్పటికే ఈ మూవీ నుంచి వచ్చిన ప్రతి అప్డేట్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకోగా.. తాజాగా సాయి ధరమ్ తేజ్ బర్త్‌డే సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో.. అతడు 'బాలి' అనే పాత్రలో చేతిలో కత్తితో యుద్ధవీరుడిలా కనిపిస్తూ సినిమాపై అంచనాలను పెంచేశారు.



టాలీవుడ్‌లోకి రితేశ్ దేశ్‌ముఖ్!

టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ఒక ఊహించని, కళ్లు చెదిరే సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇన్నాళ్లూ తన ఎనర్జిటిక్ డ్యాన్సులు, యాక్టింగ్‌తో సిల్వర్ స్క్రీన్‌ను షేక్ చేసిన రామ్.. ఇప్పుడు సరికొత్తగా మెగాఫోన్ పట్టారు. అవును, తన ప్రతిష్ఠాత్మక 23వ చిత్రం (#RAPO23) కోసం రామ్ కేవలం హీరోగానే కాకుండా ఏకంగా డైరెక్టర్ బాధ్యతలు కూడా భుజాన వేసుకోవడం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తన తొలి దర్శకత్వ ప్రయత్నంలోనే రామ్ 'నియో-నాయర్ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్'ను ఎంచుకోగా ఈ చిత్రంతో బాలీవుడ్ విలక్షణ నటుడు రితేశ్ దేశ్‌ముఖ్ తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తుండటం గమనార్హం. 'ఏక్ విలన్', 'రైడ్ 2', బ్లాక్‌బస్టర్ 'రాజా శివాజీ' వంటి చిత్రాల్లో తనదైన నటనతో బాలీవుడ్ ప్రేక్షకులను ఫిదా చేసిన రితేశ్ దేశ్‌ముఖ్.. రామ్ చెప్పిన కథ, తన క్యారెక్టరైజేషన్ వినగానే సింగిల్ సిట్టింగ్‌లో గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. తాజాగా హైదరాబాద్‌లో జరుగుతున్న భారీ షెడ్యూల్‌లో రితేశ్ జాయిన్ అయ్యారు. ఆయన సెట్స్‌లోకి అడుగుపెట్టగానే డైరెక్టర్ కమ్ హీరో రామ్ వెళ్లి ఆత్మీయంగా హగ్ చేసుకున్న ఓ 'బీటీఎస్' వీడియోను చిత్ర యూనిట్ వదిలింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారుతూ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేస్తోంది.

రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై నిర్మాత కృష్ణ పోతినేని ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో, కాంప్రమైజ్ కాని నిర్మాణ విలువలతో తెరకెక్కిస్తున్నారు. రామ్ మార్క్ యాక్షన్‌కు తోడు గూస్‌బంప్స్ తెప్పించే మైండ్ గేమ్స్ ఈ సినిమాలో ఉండబోతున్నాయట. ఇక టాలీవుడ్ గోల్డెన్ లెగ్, లక్కీ ఛార్మ్ సంయుక్త ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుండటం ప్రాజెక్ట్‌కు మరింత గ్లామర్‌ను అద్దింది. డైరెక్టర్‌గా తన తొలి అడుగులోనే రామ్.. పాన్ ఇండియా స్థాయి టెక్నీషియన్లను రంగంలోకి దించారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ కెమెరామెన్ తిరునవుక్కరసు (తిరు) సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, 'ఖైదీ' ఫేమ్ సామ్ సీఎస్ తన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో థ్రిల్స్ ప్లాన్ చేస్తున్నారు. యాక్షన్ సన్నివేశాలను హాలీవుడ్ రేంజ్‌లో డిజైన్ చేయడానికి పీటర్ హెయిన్, విక్రమ్ మోర్, కెవిన్ లాంటి ముగ్గురు యాక్షన్ డైరెక్టర్లు పనిచేస్తుండటం విశేషం. మొత్తానికి అటు డైరెక్షన్.. ఇటు యాక్షన్.. దానికి తోడు రితేశ్ దేశ్‌ముఖ్ లాంటి బాలీవుడ్ పవర్‌హౌస్ పెర్ఫార్మర్ ఎంట్రీతో #RAPO23 ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర పెద్ద సెన్సేషనే క్రియేట్ చేసేలా కనిపిస్తోంది!



పొంగల్‌కు రజినీ మిస్సింగ్

స్పోర్ట్స్ న్యూస్, 19 అక్టోబర్ (టీజీ 24): రీసెంట్‌గా వచ్చిన 'జైలర్-2'తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సూపర్ స్టార్ రజినీకాంత్.. త్వరలో 'ధర్మన్'తో వచ్చేందుకు సిద్ధం అవుతున్నారు. దర్శకుడు అశ్వత్ మారిముత్తు తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రాన్ని కమల్ హాసన్ తన సొంత బ్యానర్ 'రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్‌నేషనల్ బ్యానర్‌పై నిర్మిస్తున్నాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ సరవేగంగా జరుగుతుండగా.. 2027 సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేశారు మేకర్స్. అయితే.. తాజా సమాచారం మేరకు పొంగల్ రేసు నుంచి ఈ సినిమా తప్పుకుందని తెలుస్తుంది. ఈ మేరకు.. 'ధర్మన్ షూటింగ్ ఇంకా 40% పూర్తి కావాల్సి ఉంది, ఇది నవంబర్ చివరి నాటికి పూర్తవుతుందని భావిస్తున్నాము. పోస్ట్-ప్రొడక్షన్ అండ్ సీజిఐ పనులు కూడా ఇంకా పూర్తి కావాల్సి ఉన్నాయి. ప్రస్తుతం షూటింగ్ షెడ్యూల్‌లు పూర్తయిన వెంటనే ఫుటేజీని ప్రాసెసింగ్‌కు పంపుతూ, సమాంతరంగా సీజిఐ పనులు జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని 2027 ఏప్రిల్ 14న థియేటర్లలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాము' అని చిత్ర బృందం తెలిపినట్లు ఓ పోస్ట్ వైరల్ అవుతుండగా.. సూపర్ స్టార్ ఫ్యాన్స్ కాస్త నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. ఈ చిత్రంలో రామ్ పోతినేని విలన్ పాత్రలో నటిస్తుండగా.. రాశీ ఖన్నా, రుక్మిణి వసంత్, శ్రీలీల, సిమ్రాన్ వంటి హీరోయిన్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

యాక్షన్‌కు బ్రేక్..

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న రౌడీ హీరో విజయ్ దేవరకొండ కొంతకాలంగా మాస్ యాక్షన్ సినిమాలపై దృష్టి పెట్టారు. 'అర్జున్ రెడ్డి', 'గీత గోవిందం' వంటి చిత్రాలతో లవర్ బాయ్‌గా, యూత్‌కు దగ్గరైన హీరోగా గుర్తింపు తెచ్చుకున్న విజయ్.. ఆ తర్వాత వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. అయితే ఇటీవల ఆయన సినిమాల్లో హింస, యాక్షన్‌కు ప్రాధాన్యం పెరగడంతో.. ఫ్యామిలీ ఆడియన్స్‌కు దగ్గరయ్యే కథల్లోనూ నటించాలని ఫాన్స్ కోరుకుంటున్నారు. ఆ దిశగా రౌడీ హీరో కూడా ప్లాన్ చేస్తున్నారు.

అర్జున్ రెడ్డితో తనలోని ఇంటెన్స్ నటుడిని పరిచయం చేసిన విజయ్ దేవరకొండ.. గీత గోవిందంతో ప్రేమకథల్లోనూ ప్రేక్షకులను ఆకట్టుకోగలనని నిరూపించారు. ఈ రెండు సినిమాలు ఆయన కెరీర్‌లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి. ముఖ్యంగా ఫీల్‌గుడ్ ప్రేమకథల్లో విజయ్‌ను చూడటానికి ప్రేక్షకులు ఆసక్తి చూపించారు. ఆ తర్వాత మాత్రం ఆయన కథల ఎంపికలో కొత్తదనానికి ప్రాధాన్యం ఇస్తూ యాక్షన్, మాస్ పాత్రల వైపు అడుగులు వేశారు. 'కింగ్‌డమ్', 'రణబాలి' వంటి చిత్రాలతో పాటు రాబోయే 'రౌడీ జనార్ధన', శౌర్యవ్‌తో చేయనున్న సినిమా వంటి ప్రాజెక్టుల్లోనూ యాక్షన్ అంశాలు ఉండనున్నాయి.

అయితే విజయ్ దేవరకొండ కేవలం మాస్, యాక్షన్ చిత్రాలకే పరిమితం కావాలని అనుకోవడం లేదట. విభిన్నమైన పాత్రలు, కథలను ఎంచుకుంటూనే తనకు గుర్తింపు తెచ్చిన ప్రేమకథలు, కుటుంబ ప్రేక్షకులకు నచ్చే సినిమాల వైపు కూడా దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో దర్శకుడు విక్రమ్ కె. కుమార్‌తో విజయ్ ఓ ఫీల్‌గుడ్ సినిమా చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



అయితే విజయ్ నుంచి మరో మంచి ప్రేమకథ లేదా కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే సినిమా వస్తుందనే ఆశలు అభిమానుల్లో మొదలయ్యాయి.

ఇటీవల తెలుగు ప్రేక్షకుల్లో కుటుంబ సమేతంగా చూడగలిగే కథలు, భావోద్వేగాలకు ప్రాధాన్యమున్న సినిమాలపై ఆసక్తి పెరిగింది. దీంతో పలువురు టాప్ హీరోలు కూడా విభిన్న జానర్లతో పాటు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లపై దృష్టి పెడుతున్నారు. విజయ్ దేవరకొండ కూడా అదే దిశగా అడుగులు వేస్తున్నారు. మాస్ యాక్షన్‌తో కొత్త ప్రయోగాలు చేస్తున్న విజయ్.. తనలోని రొమాంటిక్ హీరోను మరోసారి ప్రేక్షకులకు పరిచయం చేయాలని చూస్తున్నారు. విక్రమ్ కె. కుమార్‌తో తెరకెక్కనున్న సినిమా ఓ అందమైన ప్రేమకథ అని తెలుస్తోంది. ఇష్క్, మనం, గ్యాంగ్ లీడర్, థాంక్యూ వంటి హిట్ సినిమాలను విక్రమ్ తెరకెక్కించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన దూత 2తో బిజీగా ఉన్నారు.



షూటింగ్ షురూ..

రీసెంట్‌గా శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో ప్యారడైజ్ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. అక్టోబర్ 22న నెట్‌ఫ్లిక్స్‌లో కూడా సందడి చేయబోతుంది. కాగా ఇక తన నెక్ట్స్ మూవీ బ్లడీ రోమియో పై ఫోకస్ షిఫ్ట్ చేశాడు నాని. అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న షూటింగ్ టైం రానే వచ్చింది. ఫిలింనగర్ సర్కిల్ సమాచారం ప్రకారం దేశరాజధాని నగరం ఢిల్లీలో బ్లడీ రోమియో షూటింగ్ మొదలైంది. ఢిల్లీలో వారంపాటు ఈ తొలి షెడ్యూల్ కొనసాగనుందట.

ఢిల్లీ షూటింగ్ తర్వాత నాని టీం నెక్ట్స్ షెడ్యూల్ కోసం హైదరాబాద్‌కు పయనం కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇదిలా ఉంటే ఇంతకీ నానితో రొమాన్స్ చేయబోయే భామ ఎవరనేది ఇంకా సస్పెన్స్‌లోనె పెట్టేశారు మేకర్స్.. నిహారికా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నాడు. మేకర్స్ ఈ మూవీని 2027 వేసవి కానుకగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.

నాని ఈ సారి సూపర్ స్టైలిష్‌గా కనిపించబోతున్నట్టు బ్లడీ రోమియో టీం ఇటీవలే రిలీజ్ చేసిన వీడియో ద్వారా క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. నాని ఇందులో గ్యాంగ్‌స్టర్ నుంచి చెఫ్‌గా మారిన వ్యక్తిగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. స్టైలిష్ హెయిర్ అండ్ బ్లాక్ గూగుల్స్ లో మేకోవర్ అయిన నాని లుక్‌తోపాటు సుజీత్ టీం ఫుడ్ ట్రక్‌పై.. Bloody Romeo.. The Kitchen Open Soon అని రాసిన వీడియోను షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది.